విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ల అందజేత

అందజేస్తున్న ఎంఇఒ అప్పాజీ

ప్రజాశక్తి - ఆలమూరు

విద్యార్థులకు శుక్రవారం స్పోర్ట్స్‌కిట్లు అందజేశారు. మండల కేంద్రంలోని కండ్రికపేట ఎంపిపి పాఠశాల నందు విద్యార్థులందరికీ ఉపయోగకరమైన ఇండోర్ గేమ్స్‌నకు సంబంధించి స్పోర్ట్ కిట్లను సుమారు రూ.5వేల ఖర్చుతో పాఠశాల ఉపాధ్యాయులు పిల్లి రాంబాబు ఏర్పాటు చేశారు. ఎంఇఒ భమిడిపాటి అప్పాజీ, హెచ్‌ఎం అద్దరి శ్రీనివాసరావు చేతులమీదుగా స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఇందులో భాగంగా క్యారం బోర్డ్స్, చెస్‌బోర్డ్స్, వైకుంఠపాళి, లూడో, మొదలైన స్పోర్ట్స్ మెటీరియల్ విద్యార్థులకు అందజేస్తూ విద్యార్థులు చదువుతోపాటు శారీరకంగా, మానసికంగా దఢత్వాన్ని పెంచుకోవాలని ఆటపాటలందు రాణించాలని ఎంఇఒ అప్పాజీ ఆకాంక్షించారు.

ప్రమాదకరంగా బడి ఆటో

- పరిమితికి మించి విద్యార్థుల తరలింపు
- పాఠశాలల యాజమాన్యాల నిర్లక్ష్యం
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

విద్యార్థులను బడికి చేర్చే ఆటోల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆటో డ్రైవర్ల ఆత్యాస తల్లిదండ్రులను ఆందోళనకు గురి చేస్తోంది. ప్రధాన పట్టణాల్లో ఉదయం 9 గంటల లోపు సాయంత్రం 4 గంటల తర్వాత నగర వీధుల్లో కిక్కిరిసిన బడి ఆటోలు దర్శనమిస్తున్నాయి. ఒకొక్క ఆటోలో కనీసం 10 నుంచి 14 మంది విద్యార్థులను ఎక్కిస్తున్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన ప్రమాదం గురించి తెలిసిందే. మధ్యతరగతి, సాధారణ ప్రజలు తమ చిన్నారులను బడికి తీసుకుని వెళ్లే సమయం లేక ఆటోలు లేదా స్కూలు బస్సుల ద్వారా తమ చిన్నారులను స్కూళ్లకు పంపించడం పరిపాటి. యాజమాన్యాలు, రవాణా శాఖ అధికారుల పర్యవేక్షణ ఉండటంతో స్కూలు బస్సులను ప్రతి ఏటా వాహనాల తనిఖీలు, ఎన్‌ఒసి సర్టిఫికెట్లు జారీ చేసిన అనంతరమే విద్యార్థుల ప్రయాణాలకు వినియోగిస్తున్నారు. స్కూలుకు చేర్చే ప్రైవేట్ వాహనాలపై ఆ తరహా పర్యవేక్షణ లేకపోవటం కలవరానికి గురిచేస్తోంది. అతి వేగం, ఎంత మంది పిల్లలను ఎక్కిస్తే అంత ఆదాయం అనే ఆలోచనలోనే డ్రైవర్లు ఉంటున్నారు. ఇదే ప్రమాదాలకు ముఖ్యకారణంగా మారుతోంది. స్కూలు పిల్లలను బడికి చేర్చేందుక ఆటోలకు రవాణా శాఖ నుంచి ప్రత్యేకమైన అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదు. దీంతో ఆటో డ్రైవర్లు యదేచ్ఛగా ప్రవర్తిస్తున్నారు. చిన్నారుల భద్రతను గాలికొదిలేస్తున్నారు.

ఇరుకు రహదారుల్లోనూ అతివేగం

ఎక్కువ శాతం ఆటోలు ప్రధాన రహదారుల నుంచి కాక సందుల్లో, చిన్నచిన్న రోడ్ల వెంట పిల్లలను తీసుకెళ్తుండడంతో వీటిపై నియంత్రణ అధికారులకు పెద్ద తలనొప్పిగా మారింది. ఈ పరిస్థితుల్లో ఆటోలపై తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యాలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులను కుక్కి అతివేగంగా డ్రైవర్లు ఆటోలను తోలుతున్నారు. ఒకవైపు పాఠశాల సమయం ముగుస్తుందని గేటు వేస్తారని ముందు వెనక చూసుకోకుండా దూసుకు వస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. అధికారుల నియంత్రణ లేకపోవడం, తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాల నిర్లక్ష్యంతో పాఠశాలల ఆటోలు ప్రమాదకరంగా మారుతున్నాయి. ప్రైవేట్ బస్సులకు ఫీజులు చెల్లించే స్థోమత లేని కారణంగా తప్పని పరిస్థితుల్లో తమ పిల్లలను ఆటోలో పంపించాల్సి వస్తోందని తల్లిదండ్రులు వాపోతున్నారు. పల్లెల నుంచి ఆర్‌టిసి బస్సులు లేకపోవడంతో తల్లిదండ్రులు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. అధిక మొత్తంలో ఆటో డ్రైవర్లకు వెచ్చిస్తున్నారు.

నిబంధనలు ఇలా..

అప్పీ ఆటోలు, టాటా మ్యాజిక్ వంటి వాహనాలను పాఠశాల విద్యార్థులను తరలించేందుకు ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థులను తరలించే వాహనాలకు సంబంధించి ఎప్పటి నుంచో ఉన్న నిబంధనలను ఆటో డ్రైవర్‌లు పాటించడం లేదు. సాధారణ ఆటోలలో విద్యార్థులను ఆరుగురికి మించి ఎక్కించకూడదు. టాటా మ్యాజిక్‌లో 10 మందికి మించకూడదు. డ్రైవర్ల పక్కన ఎట్టి పరిస్థితుల్లో కూర్చోపెట్టకూడదు. స్కూల్ ఆటోలకు సైడు రాడ్లు తప్పక అమర్చాలి. ప్రతి స్కూల్ ఆటోలో ప్రథమ చికిత్స కిట్‌లు తప్పనిసరిగా ఉండాలి. ఆటోలకు సంబంధించిన వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు ఎఫ్‌సి సర్టిఫికెట్, బీమా, పొల్యూషన్ తదితరాలు అందుబాటులో ఉంచుకోవాలి. డ్రైవర్ యూనిఫారం తప్పనిసరిగా ధరించాలి. ఈ నిబంధనలు పాటించకుండా పోలీసు, రవాణాశాఖ దాడుల్లో పట్టుబడితే జరిమానాలు భారీగా ఉంటాయని అధికారులు తెలుపుతున్నారు. పిల్లల ప్రాణాలతో చెలగాటమాడి ఓవర్ లోడింగ్‌కు పాల్పడితే భారీ జరిమానాలు ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు.

తల్లిదండ్రులు తస్మాత్ జాగ్రత్త

ఆటోలలో డ్రైవర్ సీటుకు అటు, ఇటు, లోపల కాస్తా కూడా ఖాళీ లేకుండా విద్యార్థులను ఎక్కించుకుంటున్నారు. అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నప్పటికీ ఆటోలలో విద్యార్థుల రాకపోకలు మాత్రం ఆగడం లేదు. ఏదైన ప్రమాదం జరిగిన తర్వాత బాధ పడేకంటే తల్లిదండ్రులు ముందే మేల్కొనాలి. బడి పిల్లలను ఆటోలలో స్కూళ్లకు పంపే తల్లిదండ్రులు ఆటోలలో అసలు ఎంత మంది వెళ్తున్నారు. ఆటో డ్రైవర్ ఎన్ని ట్రిప్పులు వేస్తున్నారు అనే విషయం ముందుగానే తెలుసుకోవాలి. ఆటో డ్రైవర్ పూర్తి వివరాలు ప్రతి తల్లిదండ్రుల వద్దా ఉండాలి. డ్రైవర్ ఎంత స్పీడ్‌లో వెళ్తున్నాడో, పిల్లలతో ఎలా ప్రవర్తిస్తున్నాడో ఎప్పటికప్పుడు పిల్లలను అడిగి తెలుసుకోవాలి. ఆటో సమాచారాన్ని సంబంధిత పాఠశాలలకు తల్లిదండ్రులే అందించాలి. స్కూల్ యాజమాన్యాలు, సిబ్బంది కూడా వారి స్కూళ్లకు ఎక్కువ మంది పిల్లలను తీసుకువచ్చే ఆటోలను అనుమతించకూడదు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే స్కూళ్లకు చెడ్డపేరు వస్తుందని యాజమాన్యం కూడా గుర్తించాలి. ఆటో ప్రయాణాలపై బాధ్యతగా మెలగాలి.

మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల ధర్నా

మిడ్డే మీల్స్ కార్మికులపై ఛైర్మన్ వైఖరి మార్చుకోవాలి

సిఐటియు జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ డిమాండ్

ప్రజాశక్తి - కాట్రేనికోన

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పట్ల ఎస్‌ఎంసి ఛైర్మన్ వైఖరి మార్చుకోవాలని సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు జి. దుర్గాప్రసాద్ డిమాండ్ శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి ఆఫీస్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యాశాఖ అధికారికి, ఎంపిడిఒకు, తహశీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్, మండల సిఐటియూ నాయకులు విత్తనాల రాంబాబులు మాట్లాడుతూ కందికుప్ప హైస్కూల్‌లో గత 18 సంవత్సరం నుండి పనిచేస్తున్న మధ్యాహ్న భోజనం కార్మికులను తొలగించాలని స్కూల్ ఎస్‌ఎంసి ఛైర్మన్ మట్టా శ్రీనివాస్ వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇది సరైన పద్ధతి కాదని తన వైఖరి మార్చుకోవాలని లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారంగా విద్యార్థులకు సక్రమంగా వంట చేసి పెడుతుంటే లేనిపోని ఆరోపణలు సష్టించి కార్మికులను తొలగించే కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అతనికి అనుకూలమైన వారిని పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. నెలనెలా బిల్లులు ప్రభుత్వం ఇవ్వకపోయినా నాలుగేసి నెలలు బిల్లు లు పెండింగ్ ఉన్నప్పటికీ అప్పులు తెచ్చి మిడ్డే మిల్ పథకాన్ని నడుపుతున్నారన్నారు. బకాయి బిల్లులు ఇప్పించే పని చేయకుండా మిడ్డే మీల్ కార్మికులను మానసికంగా ఇబ్బందులు గురిచేయడం ఛైర్మన్‌కు తగదని ఎద్దేవా చేశారు. గతంలో నెలకి వెయ్యి రూపాయలకు మాత్రమే పనిచేసేవారని ఇప్పుడు స్వల్పంగా ప్రభుత్వం జీతాలు పెంచేసరికి కొంతమంది కుట్ర పన్నుతున్నారని అన్నారు. అటువంటి ఆలోచనలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. కార్మికుల జోలికి వస్తే సిఐటియు చూస్తూ ఊరుకోదని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో బొంతు పార్వతి, వజ్రపు మల్లేశ్వరి, గుత్తుల కనకదుర్గ, లక్ష్మీపార్వతి, నాగరత్నం, సుబ్బలక్ష్మి తదితరులు నిరసనలో పాల్గొన్నారు.

అంగర పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ సమావేశం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి అభివద్ధి ఛైర్‌పర్సన్, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చలు జరిపి, తీర్మానాలు చేశారు. సమావేశంలో అభివృద్ధి కమిటీ కన్వీనర్ డాక్టర్ పిఎన్‌ఎస్‌డి.రత్న కుమారి, అంగర, పడమర కండ్రిక, సర్పంచ్‌లు వాసా కోటేశ్వరరావు, తిరునాతి ఆదిలక్ష్మి, ఎంపిటిసి సభ్యుడు అడ్డాల శ్రీనివాస్, మేడిశెట్టి దుర్గారావు, పార్లమెంటరీ అధికారి ప్రతినిధి పుచ్చల శ్రీనివాస్, ఎంపిహెచ్ఇఒ జె. మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, వైద్య ఆరోగ్య సిబ్బంది, పాల్గొన్నారు .

సమావేశంలో పాల్గొన్న ఎంపిపి, వైద్యాధికారులు తదితరులు

2న అంతర్వేది కల్యాణోత్సవాలపై సమీక్ష

ప్రజాశక్తి - అమలాపురం

సఖినేటిపల్లి మండలంలోని అంతర్వేదిలో దేవస్థానంలో లక్ష్మీనరసింహస్వామి కళ్యాణో త్సవాలపై వచ్చే నెల 2న జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తామని ఆర్‌డిఒ కె.మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రానున్న 2025 ఫిబ్రవరి 4వ తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాల నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. 2025 ఫిబ్రవరి 7న రాత్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహిస్తారన్నారు. ఫిబ్రవరి 8న రథోత్సవం, ఫిబ్రవరి 12న స్వామివారి సముద్ర స్నానం ఫిబ్రవరి 13నస్వామివారి తెప్పో త్సవం కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. అంతర్వేదిలో లక్ష్మీనరసింహ స్వామి వారి దేవ స్థానం నందు కళ్యాణోత్సవం, రథోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆర్‌డిఒ కె.మాధవి తెలిపారు.

న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఆందోళన

సీలింగ్ భూములు పేదలకు పంచాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

భీమ క్రోసుపాలెం గ్రామంలో గల సీలింగ్ భూమిని పేదలకు పంచాలని న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో రైతు కూలీలు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు జనిపేల్ల సత్తిబాబు మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వం స్వాధీనంలో ఉన్న సీలింగ్ భూమిని పేదల పంపిణీ చేయడంలో రెవెన్యూ అధికారులు అలసత్వం వహిస్తున్నారన్నారు. పేదలు సాగు చేసుకుంటున్న పోరంబోకు భూములను సర్వే చేసి పేదలకు పట్టాలు ఇవ్వాలని, దళిత శ్మశానవాటికకు దారి కొరకు భూసేకరణ చేసి రోడ్డును ఏర్పాటు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలు పేదలకు భూ పంపిణీ చేయడంలో పూర్తి విఫలం చెందిం దని విమర్శించారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్‌కి అంద జేశారు. తహశీల్దార్ మాట్లాడుతూ రీ సర్వే మొదలైం దని సాగు చేస్తున్న భూములు కూడా సర్వే చేపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలీ సం ఘం గ్రామ కమిటీ నాయకులు గుండుపల్లి మంగమ్మ, విప్పర్తి సుబ్బలక్ష్మి, పోతురాజు, సీత, సాధనాల బిల్లమ్మ, కొండేపూడి వీర స్వామి, సుందరపల్లి బేబి, దవులూరి కృష్ణ చంద్రరావు, కాలకుర్చ లీలావతి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపుపై వైసిపి పోరుబాట

ప్రజాశక్తి - యంత్రాంగం

విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ వైసిపి ఆధ్వర్యంలో శుక్రవారం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పెంచిన విద్యుత్‌ఛార్జీలను కూటమి ప్రభుత్వం తగ్గించాలని డిమాండ్‌చేశారు.

అమలాపురం: కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా అమలాపురంలో శుక్రవారం వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతల పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణం హై స్కూల్ సెంటర్ నుంచి ర్యాలీగా బయలుదేరి ఈదరపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెలిపిన అనంతరం డిఇకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎంపీ చింతా అనురాధ, ఎంఎల్‌సిలు కుడుపూడి సూర్యనారాయణ రావు, బొమ్మి ఇజ్రాయిల్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, అల్లవరం అమలాపురం ఎంపిపి లు, జడ్‌పిటిసి, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ నేతలు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే ఉప సంహరించుకోవాలని మాజీ ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం పెంచిన కరెంట్ ఛార్జీలను నిరసిస్తూ వైసిపి పోరు బాట కార్యక్రమం చేపట్టింది. దీనిలో భ నగర పంచాయతీ పరిధిలోని కాశి వాని తూము సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎంఎల్‌ఎ సతీష్ కుమార్ పూలమాల వేసి కరెంట్ ఛార్జీలను నిరసిస్తూ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ జాతీయ రహదారి 216 పై పెద్ద వంతెన నుంచి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు సాగింది. స్టేషన్ వద్ద నిరసన ఆందోళన చేపట్టారు అనంతరం విద్యుత్ శాఖ ఎడిఇ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించారు. ఈ ఆందోళనలో నియోజక వర్గ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు తెలిపారు. **మండపేట:** సామాన్యులపై విద్యుత్ ఛార్జీలు పెంచి బాదుడు పై బాదుడు వేశారని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు విమర్శించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేస్తూ ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. తొలుత స్థానిక వైసిపి కార్యలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. పాదయాత్ర గా మారేడు బాక విద్యుత్ సబ్ స్టేషన్‌కు చేరుకుని అక్కడ విద్యుత్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండపేట మున్సిపల్ ఛైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి, మండపేట ఎంపిపి ఉండమట్ల వాసు, వైసిపి నాయకులు రెడ్డి రాధాకృష్ణ, వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, కర్రీ పాపా రాయుడు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** పట్టణంలో వైసిపి పిలుపుమేరకు విద్యుత్ ఛార్జీల పెంపకం నిరసిస్తూ పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఆ .పార్టీ ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. కూటమి ప్రభుత్వం కరెంట్ ఛార్జీలపై వ్యతిరేకత ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు. నియోజకవర్గంలో కార్యకర్తలు నాయకులు ప్రజలుతో కలిసి పట్టణం నుంచి విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, సూపర్ సిక్స్, సంక్షేమ పథకాలు అమలు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం విద్యుత్ కార్యాలయలంలో డిఇ రత్నాలరావుకు వినతిప్రతం అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి అంబటి భవాని, పంపన నాగమణి, పెట్టా శ్రీనివాస్, పంపన సుబ్బారావు, రామచం ద్రపురం, కె.గంగవరం , కాజులూరు మండలం ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు సంఖ్యలో పాల్గొన్నారు. **అయినవిల్లి:** కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా అయినవిల్లి మండల వైసిపి నాయకుల ఆధ్వర్యంలో ముక్తేశ్వరం సెంటర్ నుంచి ర్యాలీగా బయలుదేరి పి గన్నవరం వరకు ర్యాలీ చేపట్టారు అనంతరం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని నినాదాలు చేసి విద్యుత్ శాఖ ఎఇకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాస రావు, మండల అధ్యక్షు లు కూడిపూడి విద్యాసాగర్, మట్టపర్తి పండు, వాసం శెట్టి తాతజీ, కనుమూరి సత్యనారాయణరాజు, నేదునూరు సర్పంచ్ గుమ్మడి ప్రసాద్, బొంతు శ్రీను, పినిపే బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో వైసిపి శ్రేణుల ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారికి వినతిపత్రం అందజేత

మండపేటలో పాదయాత్ర నిర్వహిస్తున్న ఎంఎల్‌సి తోట, నాయకులు

రామచంద్రపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైసిపి నాయకులు


వినతిపత్రం అందజేస్తున్న ముమ్మిడివరం మాజీ ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్‌కుమార్

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి


అమలాపురంలో నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

ప్రజాశక్తి - యంత్రాంగం

భారత మాజీ ప్రధానమంత్రి, ప్రఖ్యాత ఆర్థికవేత్త, డాక్టర్ మన్మోహన్ సింగ్ గత కొంత కాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ గురువారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన మృతికి శుక్రవారం నాయకులు సంతాపం తెలిపి ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అమలాపురం: స్థానిక గడియారం సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అమలాపురం కోఆర్డినేటర్ అయితా బత్తుల సుభాషిణి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి, నాయకులు ముషిణి రామకృష్ణ రావు, నిమ్మ కాయల ప్రసాద్, పేరి శర్మ, దేవరపల్లి రాజేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పార్టీకి తీరనిలోటని డిసిసి అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు అన్నారు నగరంలో పి.గన్నవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయము నందు మన్మోహన్ సింగ్ మృతికి డిసిసి అధ్యక్షుడు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సంతాప సమావేశం నిర్వహించారు. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి డిసిసి అధ్యక్షుడు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఆరిఫ్, పిసిసి సభ్యులు మాచవరం శివన్నారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అప్పన శ్రీరామకృష్ణ, చిట్టాల రామ జోగేశ్వరరావు, కొండేటి వెంకటేశ్వరరావు, బొంతు రాజేంద్రప్రసాద్, కూనపరెడ్డి కృష్ణ, ఆర్య శీను, గెడ్డంవెంకటేశ్వరరావు, బత్తుల సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** దేశానికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలు ఎనలేనివని ముమ్మిడివరం ఎంఎల్‌ఎ, శాసన సభ విప్ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. నగర పంచాయతీ కార్యాలయం నందు ఛైర్మన్ కమిడీ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం మన్మోహన్ సింగ్ సంతాప సభ జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంఎల్‌ఎ సుబ్బరాజు తదితరులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిషనర్ రవివర్మ, మేనేజర్ నూకరాజు ఎఇ, వార్డు సచివాలయ సిబ్బంది, నగర పంచాయతీ సిబ్బంది, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట:** మన్మోహన్ చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటం వద్ద కూటమి నాయ కులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బూసి భాస్కరరావు, పల్లికొండ సుధీర్, చోడపనీడి భాస్కరరావు, కాసా విజయ సాగర్, ముత్యాల బాబ్జి, బూసి విష్ణు మూర్తి తదితరులు. పాల్గొన్నారు. **అంబాజీపేట:** మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతికి అంబాజీపేట లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిసిసి సభ్యులు మలపర్తి మోహనరావు ఇంటి వద్ద శుక్రవారం సంతాప సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నెల్లి వెంకటరమణ, మహమ్మద్ ఆరిఫ్ మాచవరపు శ్రీమన్నారాయణ, ఆదుర్తి నారాయణమూర్తి,మహ్మద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో మన్మోహన్ సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డి సిసి అధ్యక్షుడు చిట్టిబాబు పార్టీ శ్రేణులు

నివాళులు అర్పిస్తున్న ముమ్మిడివరం ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు

ఎస్.యనాంలో క్రీడాకారులు, టోర్నీ నిర్వాహకుల నివాళి

మన్మోహన్ మృతి కారణంగా శుక్రవారం రద్దయిన వాలీబాల్ పోటీలు

ఉప్పలగుప్తం: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కారణంగా శుక్రవారం నుంచి ఎస్.యానాం బీచ్ లో ప్రారంభం కానున్న జాతీయస్థాయి మహిళా వాలీబాల్ పోటీలు రద్దయ్యాయి. శుక్రవారం జరగవలసిన వాలీబాల్ పోటీల ప్రారంభం శనివారం నుంచి యథావిధిగా జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వాలీబాల్ క్రీడాకారులు, టోర్నీ నిర్వాహకులు, నాయకులు, గ్రామస్తులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దేశానికి ఒక ఆర్థిక సంస్కరణ సారథిని కోల్పోయామని అన్నారు. **రామచంద్రపురం:** మన్మోహన్ సింగ్ మృతికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సంతాపం వ్యక్తం చేశారు. మంత్రి మాట్లాడుతూ ఆర్థిక రంగంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు మంత్రి సుభాష్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

కార్టూ'నిజం'



నేరాలు ఘోరాలు

మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో జైలు

ప్రజాశక్తి - ఆలమూరు

మద్యం తాగి వాహనం నడిపిన కేసులో ఓ వ్యక్తికి స్థానిక కోర్టులో 6 నెలల 15 రోజుల జైలుశిక్ష పడినట్లు జడ్జి శుక్రవారం తీర్పు నిచ్చారు. ఎస్ఐ ఎం.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చెముడులంకకు చెందిన ఒక వ్యక్తి మద్యం తాగి ద్విచక్ర వాహనం నడుపుతుండగా పోలీసులు పట్టుకున్నారు. నిందితుడికి బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించి, మితిమీరి మద్యం తాగాడని తేలడంతో కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచామన్నారు. కేసును విచారించిన స్థానిక జూనియర్ సివిల్ కోర్ట్ మేజిస్ట్రేట్ ఐ.ప్రవీణ్ కుమార్ నిందితుడికి 6 నెలల 15రోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పునిచ్చినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

సారా, మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణంలో శుక్రవారం నిర్వహించిన దాడుల్లో 10 లీటర్ల సారాను, ఒక బైకును స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సిఐ అర్జున్ రావు తెలిపారు. కాట్రావులపల్లిలో నిర్వహించిన దాడుల్లో 6 లిక్కర్ బాటిల్స్ స్వాధీనం చేసుకుని ఒకరిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-గొల్లప్రోలు

గొల్లప్రోలు గ్రామానికి చెందిన కొమిరెడ్డి వాసు అదృశ్యంపై శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 21న కొమిరెడ్డి రమణ పెద్ద కుమారుడైన వాసు ఉల్లిపాయల వ్యాపార నిమిత్తం ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. అప్పటినుంచి గాలించగా ఎక్కడా ఆచూకీ లభించలేదు. దీంతో రమణ గొల్లప్రోలు పొలలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ ఎన్.రామకృష్ణ కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నటు తెలిపారు.

కొట్లాటపై కేసు నమోదు

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలోని కొడవలి గ్రామ శివారున రెండు గ్రూపులు ఘర్షణకు దిగాయియ. గ్రామానికి చెందిన తాడిపతి అప్పారావు అదే గ్రామానికి చెందిన ఎరికిరెడ్డి శ్రీను గ్రూపులు ఘర్షణ పడి కొట్లాడుకున్నారు. ఈ కొట్లాటపై ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఎన్.రామకష్ణ తెలిపారు

పేకాట స్థావరంపై దాడి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలోని దుర్గాడ గ్రామ శివారులో పేకాట శిబిరంపై దాడి చేసినట్టు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి రూ.1,460ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 10 మందికి జరిమానా

ప్రజాశక్తి - జగ్గంపేట

మద్యం తాగి వాహనాలు నడిపిన పదిమందికి జరిమానా విధించినట్లు స్థానిక సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జగ్గంపేట సర్కిల్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. దీనిలో భాగంగానే మద్యం తాగి వాహనం నడుపుతున్న 10 మందిని అదుపులోకి తీసుకుని వారిని కోర్టులో హాజరపరచగా జడ్జి ఒక్కొక్కరికీ రూ 10,000 చొప్పున జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాల మరణ సంఖ్య తగ్గించే భాగంగా వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన సూచించారు.

37 మందిపై బైండోవర్ కేసులు

ప్రజాశక్తి - జగ్గంపేట

రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడి పందేలు, గుండాటలు, జూద క్రీడల్లో పాల్గొన్న పాత కేసుల్లో ఉన్న వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిర్లంపూడి 12 మంది, జగ్గంపేటలో 13 మంది, గండేపల్లిలో 12 మందిని ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. కిర్లంపూడి, జగ్గంపేట, గండేపల్లి ఎస్ఐలు జి.సతీష్, టి.రఘునాథరావు, శివ నాగబాబు ఉన్నారు.

పరిస్థితి విషమించి యువకుడు మృతి

ప్రజాశక్తి - సీతానగరం

అప్పుల బాధ తాళలేక ఈ నెల 1న ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందాడు. ఉండేశ్వరపురం గ్రామానికి చెందిన తలారి ప్రభాకర్ అవివాహితుడు. అవసరాల నిమిత్తం దొరికన చోటల్లా అప్పులు చేశాడు. వాటిని తీర్చేదారి లేక ఈ నెల 1న ఇంట్లోని తన గదిలో లుంగీతో ఉరి వేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే అతన్ని స్థానికు అసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడ నుంచి రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం మరణించాడు. ప్రభాకర్ తమ్ముడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీతానగరం ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపారు.

పేకాడుతున్న ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం ఎస్ఐ రాంకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు రఘుదేవపురంలో పేకాట శిబిరంపై దాడి చేశారు. పేకాడుతున్న ఐదుగురిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.550 నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ వాసంశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార కిట్ల పంపిణీ

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు సామాజిక ఆరోగ్య కేంద్రంలో టిబి బాధితులకు రీచ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఫైయాజ్ పౌష్టికాహార కిట్లను శనివారం పంపిణీ చేశారు. ఫార్మసిస్ట్ పావని వ్యాధిగ్రస్తులకు బ్లాంకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రీచ్ ప్రాజెక్టు సిబ్బంది వర్మ, రాంబాబు, సిబ్బంది ఎస్.పోతురాజు, రాజ్‌కుమార్, సమీర్ బృంది పాల్గొన్నారు.

పలుచోట్ల రెవెన్యూ సదస్సులు

పెనికేరులో అర్జీలు స్వీకరిస్తున్న ఆర్‌డిఒ పి.శ్రీకర్

ప్రజాశక్తి - యంత్రాంగం

పలుచోట్ల రెవెన్యూ సదస్సులను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పల్లెని రైతుల నుండి అర్జీలు స్వీకరించారు. **ఆలమూరు:** రెవెన్యూతో పాటు వివిధ దీర్ఘకాలిక సమస్యలతో సతమతమవుతూ అర్జీలిన లబ్ధిదారులు అందరికి సంక్షేమ పథకాలను అందజేసేందుకు ఈ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్‌డిఒ పి.శ్రీకర్ అన్నారు. పెనికేరులో శుక్రవారం రెవెన్యూ సదస్సు తహసిల్దార్ కె.జె.ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో సర్పంచ్ వసంత్ ఆధ్వర్యంలో జూనియర్ అధ్యక్షతన నిర్వహించారు. రెవెన్యూ సదస్సును ఆర్‌డిఒ సందర్శించి, జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సదస్సుకు ముందు గ్రామంలో అధికారులంతా ర్యాలీగా పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే జరిగిన సభలో లబ్ధిదారుల నుండి వారు అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సుబ్బరాజు, ఆర్‌ఐ టి.రామాయమ్మ, మండల సర్వేయర్ ప్రభావతి, కార్యదర్శి సి.హెచ్.సుభాష్, వీఆర్‌ఒలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **మామిడికుదురు:** రెవెన్యూ సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వం సదస్సులు నిర్వహిస్తుందని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ వై.సుబ్రహ్మణ్యాచార్యులు అన్నారు. శుక్రవారం అప్పనపల్లిలో సర్పంచ్ గెద్దం మంగలక్ష్మి అధ్యక్షతన జరిగిన రెవెన్యూ సదస్సులో మండల ప్రత్యేక అధికారి ఎస్.జి.రామ్మోహన్‌రావు, తహశీల్దార్ సుబ్రహ్మణ్యాచార్యులు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాటి గోవింద రావు, కె.నరసింహరావు, వీఆర్‌ఒలు, రెవెన్యూ సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తోందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ పి.చిన్నారావు అన్నారు. పడమర ఖండ్రిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ తిరునాతి ఆదిలక్ష్మి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రెవిన్యూ గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి డిఎల్‌డిఒ కామేశ్వరరావు, తహశీల్దార్ పాల్గొని మాట్లాడారు. **అయినవిల్లి:** భూ సమస్యలు లేని గ్రామాలుగా తయారు చెయ్యాలని తహశీల్దార్

మాట్లాడుతున్న అయినవిల్లి తహసీల్దార్ నాగలక్ష్మమ్మ

నాగలక్ష్మమ్మ పేర్కొన్నారు. శుక్రవారం తొత్తరముడిలో గ్రామ సర్పంచ్ వార జయసావిత్రి అధ్యక్షతన జరిగిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** గ్రామీణ ప్రాంతాలలో సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ టి.రాజేశ్వరరావు తెలిపారు. వసంతవాడ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. **ముమ్మిడివరం:** భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశ్యం అని ఇన్‌ఛార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి మాధవి పేర్కొన్నారు. ముమ్మిడివరం మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎంవి.సుబ్బలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం, రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సమావేశము చెల్లి అశోక్, తాడి నరసింహారావు, యాళ్ళ ఉదయ్ అధికారులు పాల్గొన్నారు.

బాధితునికి రూ.10 వేల సాయం

ప్రజాశక్తి - కొత్తపేట

అందజేస్తున్న కామన్‌మేన్ సేవాదళ్ సభ్యులు

వైద్యం నిమిత్తం బాధితునికి శుక్రవారం కామన్ మేన్ సేవాదళ్ సభ్యులు ఆర్థిక సాయం అందజేశారు. మండలం బిళ్లకుర్రు నెల్లివారి పేట గ్రామానికి చెందిన నెల్లి అశోక్ వర్ధన్ కొద్ది రోజులు క్రితం బ్రెయిన్ స్ట్రోక్ కి గురయ్యాడు. అతనిని కిమ్స్ హాస్పిటల్ కు తరలించగా వైద్యులు అతనికి బ్రెయిన్ సర్జరీ చెయ్యాలని సూచించారు. సర్జరీకి కి అధిక ఖర్చు కావడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారనే విషయం తెలుసుకున్న కామన్ మేన్ సేవాదళ్ సభ్యులు అతని వైద్య చికిత్స కొరకు వారి కుటుంబ సభ్యులకు రూ.10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఎవరైనా దాతలు ముందుకొచ్చి అశోక్ కు మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు ఆర్థిక సాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో కామన్ మేన్ సేవాదళ్ సభ్యులు బొక్కా ప్రసాద్, అంబటి సాగర్,కముజు వరప్రసాద్, దాకారపు నాగేంద్ర,నెల్లి శరత్, బొక్కా పల్లంశెట్టి, కె.రాజేష్, ఇళ్ల రామ్ పుల్లేశ్వర రావు,మెట్టి రవి కష్ణ తదితరులు పాల్గొన్నారు

దశల వారీగా నగర పంచాయతీ అభివృద్ధి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఆర్థిక వనరుల కొరత ఉన్నప్పటికీ నగర పంచాయతీని దశల వారీగా అభివద్ధి చేస్తామని ముమ్మిడివరం ఎంఎల్ఎశాసన , శాసన సభ విప్ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. నగర పంచాయతీ కార్యాలయం కౌన్సిల్ హాలు నందు ఛైర్మన్ కమిడీ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం బడ్జెట్ సమావేశం నిర్వహించారు. తొలుత 12 అంశాలతో కూడిన అజెండాను, బడ్జెట్ కాపీ పైచర్చించారు. అనంతరం వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అంచనాల వార్షిక బడ్జెట్ ను మేనేజర్ ప్రవేశ పెట్టారు. దీనిని కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన 'టిడ్కో' లబ్ధిదారులు

ప్రజాశక్తి - అమలాపురం

కమిషనర్‌కు వినతిపత్రం అందజేత

అల్లవరం మండలం టిడ్కో దేవర్లంక సి బ్లాక్ గృహ లబ్ధిదారులు శుక్రవారం అమలాపురం పురపాలక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్ రాజును కలిసి వినతి పత్రం సమర్పించారు. స్టేట్ బ్యాంకు అఫ్ ఇండి యాలో రుణాలు తీసుకున్న వారికి బ్యాంకు వారు లోన్ పూర్తిగా కట్టమని 60రోజులు గడువు ఇచ్చారన్నారు. వేలం లేకుండా నిలుపుదల చేయాలి అని, తమకు గడువు కావాలి అని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఛైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్ర మణి, టిడ్కో ఇన్‌చార్జ్ డాక్టర్ డి.లలిత కుమారి, వైసిపి, టిడిపి, జనసేన కౌన్సిలర్లను కలసి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమం లో లబ్ధిదారులు ఉప్పాడ నూక రత్నం, రంకిరెడ్డి లక్ష్మి, నల్లా రామలక్ష్మి, నల్లా వెంకట లక్ష్మి,సత్యవాడ అరుణ, మాచర్ల వెంకటలక్ష్మి తదితరులు వున్నారు.

పిఎం కిసాన్ కోసం నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - కొత్తపేట

భూమి ఉన్న రైతులు పిఎం కిసాన్ అర్హత పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ త్వరలో నమోదు కార్యక్రమం మొదలవుతుందని భూమి ఉన్న రైతులు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాల్సిందిగా కోరారు. రిజిస్ట్రీ చేయించుకున్న వారికి రైతుకు ఒక యూనిక్ ఐడి అనేది క్రియేట్ చేయబడుతుందని ఈ నెంబర్ ద్వారానే పిఎం కిసాన్ రైతు పథకానికి అర్హత పొందుతారని తెలియజేశారు .అగ్రికల్చరల్ ఎడిఇ యమ్.వెంకట రామారావు, వాడపాలెం సత్యానందరావు స్వగ్రామానికి విచ్చేసిపై విషయాలను ఎంఎల్ఎకు తెలియజేశారు. ప్రతినెల రైతులకు సంబంధించిన విషయాలను పొందుపరుస్తూ ముద్రించిన పాడి పంటలు పుస్తకాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు కి అగ్రికల్చర్ ఏడిఏ అందించారు. కార్యక్రమంలో శ్రీ గుబ్బల మూర్తి,ఆత్మ %ూువీ%, యమ్. నాగేశ్వరావు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడలకు ధర్మాజీ ఎంపిక

ప్రజాశక్తి - ఆలమూరు

జాతీయ స్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడలకు గ్రామ సచివాలయాల్లో ఇంజినీరింగ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కొంకిపూడి ధర్మాజీ ఎంపికయ్యాడు. వివరాలుఇవి..గత నెల నవంబర్ 7న విజయవాడలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడలకు ఎంపిక నిర్వహించారు. కబడ్డీ పోటీలలో మండలంలోని పినపళ్ల, సందిపూడి గ్రామ సచివాలయాల్లో ఇంజినీరింగ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కొంకిపూడి ధర్మాజీ ఆల్ రౌండర్గా ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. అలాగే ప్రశంస పత్రాలను సాప్ కోచ్ జగదీష్ చేతుల మీదుగా అందుకొని అభినందనలు పొందారు. ఈ సందర్భంగా ధర్మాజీ విలేకరులతో మాట్లాడుతూ జాతీయ స్థాయిలో న్యూ ఢిల్లీ త్యాగరాజ స్టేడియంలో వచ్చే ఏడాది జనవరి 3 నుంచి 8 వరకు జరగబోయే సివిల్ సర్వీసెస్ క్రీడలలో కబడ్డి విభాగానికి ఎపి తరపున కెప్టెన్‌గా ఎంపికైనట్లు శుక్రవారం తెలిపారు. ఈ మేరకు సాప్ ఆదేశాలు జారీ చేసినట్లు ధర్మాజీ వివరించారు. ధర్మాజీని ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జడ్‌పిటిసి సభ్యుడు తోరాటి సీతా మహాలక్ష్మి, ఎంపీడీవో ఏ.రాజు, మండల పంచాయతీరాజ్ ఇంజనీర్ డి.వీరభద్రరావు, సర్పంచులు సంగీత సుభాష్, తోట భవానీ వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎస్.వీర్రాజు, సాహసర ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.

విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారుల తనిఖీ

ప్రజాశక్తి - ఆలమూరు

జిల్లా విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు మండలంలోని జొన్నాడలో శుక్రవారం సాధారణ తనిఖీలు నిర్వహించారు. జిల్లా విద్యుత్ శాఖ విజిలెన్స్ ఎడి మురళి, ఎఇ భరత్ కుమార్ నేతృత్వంలో తనిఖీలు చేపట్టమన్నారు. గ్రామంలో ఇంటింటికీ తనిఖీలు చేపడుతూ మీటర్లు ఉన్నాయా, పెండిగ్ బిల్లులు, ఎక్కడైనా విద్యుత్ చౌర్యం చేస్తున్నారా, అనే విషయాలపై తనిఖీలు చేశామని అధికారులు తెలిపారు. తనిఖీలలో ఒకరిపై కేసు నమోదు చేసామన్నారు. దానిపై వివరణ కోరగా సమాచారం తెలియ పరచకుండా అక్కడ నుంచి అధికారులు వెళ్లిపోయారు.

గ్రామాల్లో టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మడికితో పాటుగా శివారు గ్రామాలు మల్లావానితోట, చిలకలపాడులలో శుక్రవారం టిడిపి సభ్యత్వ నమోదు మాజీ ఎంపిపి కొత్తపల్లి ధనలక్ష్మి, పార్టీ గ్రామ అధ్యక్షుడు దొండపాటి సుబ్బరాజు, పార్టీ నేత ఈదల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం కేవలం రూ.వంద అని తెలిపారు. ప్రమాదవశాత్తూ ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఇన్స్యూరెన్స్ తో పాటు మట్టి ఖర్చుల కోసం మరో రూ.10వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నేతలు కొత్తపల్లి కష్ణ, పంపన అంజిబాబు, మల్యాల రాజేష్, మండల బిసి సెల్ అధ్యక్షుడు చెల్లబోయిన సింహాచలం, యు.గిరీశం, పిల్లి రాంబాబు పాల్గొన్నారు.

పుల్లేటికుర్రు సర్పంచ్ బాలరాజుకు సత్కారం

ప్రజాశక్తి - అంబాజీపేట

బాలరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న బుల్లియ్య, తదితరులు

పుల్లేటికుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు ను శుక్రవారం టిడిపి సీనియర్ నాయకులు, ఎన్‌టిఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య ఆధ్వర్యంలో పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పంచాయతీ సిబ్బంది కి దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు గోసంగి సత్యనారాయణ, చందన రమేష్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఇఒ బాషా

ఎంఇఒలు, హెచ్‌ఎంలతో సమీక్ష

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండల విద్యాశాఖ అధికారులు, హెచ్‌ఎంలతో డిఇఒ డాక్టర్ ఎస్.కె. సలీం బాషా శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని రాయవరం, కె.గంగవరం, కపిలేశ్వరపురం, మండపేట మండలాలకు చెందిన మండల విద్యాశాఖ అధికారులకు నిర్వహించిన సమావేశంలో పది పరీక్షలకు కేవలం 60 రోజులు మాత్రమే ఉన్నందున, సబ్జెక్టు టీచర్ల కొరత ఉన్న పాఠశాలలకు సరప్లస్ టీచర్లను అడ్జస్ట్ చేయాలని నిర్ణయించారు. పది లో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. సొంత మండలాల్లోనే అతి సమీపంలోని పాఠశాలలకు సరప్లస్ టీచర్లను పంపించాలని నిర్ణయించారు. 60 రోజుల సమయాన్ని విద్యార్థులకు గరిష్ట ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్ఐ నాగేశ్వరరావు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం ఎస్ఐగా ఎస్.నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విధులలో చేరారు. కాట్రేనికోనలో పనిచేసిన నాగేశ్వరరావు ఎన్నికల అనంతరం విఆర్ నుండి ఇక్కడికి బదిలీ అయ్యారు. అంతకుముందు ఇక్కడ ఎస్ఐగా పని చేసిన పాటి వాసు వివాదాల నేపథ్యంలో వారం రోజులు పనిచేసి ఇక్కడ నుండి బదిలీపై వెళ్లిపోయారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలో అయినవిల్లి విఘ్నేశ్వరస్వామిని శుక్రవారం కొత్తపేటకు చెందిన చిర్రా పూరి సత్యనారాయణ మూర్తి, శోభ కుటుంబ సభ్యులు దర్శిం చుకున్నారు. అనంతరం స్వామి వారి నిత్యాన్న దాననిధికి రూ.10,116 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ సత్యనారాయణ రాజు తెలి పారు. వీరికి స్వామి వారి చిత్ర పటాన్ని బహూకరించారు.

NAME CHANGE

By this deed I the under signed VELLANKI RAMESH (Correct Surname & Name in my Aadhar Card No. 7788 8899 0211) previously called VELLAMKI RAMESH, resident of Door No. 6-06, Rama Krishna Bhaktha Mandiram, NALLAJERLA, Nallajerla Mandalam, East Godavari dt, A.P. India, solemnly declare-
1. That for and on behalf of myself and my parents and remitter issue wholly renounce/relinquish and abandon the use of my former Sur name of VELLAMKI RAMESH, (in My Passport bearing No. G0822034) and in place of I do hereby assume from this date the name/surname of VELLANKI RAMESH, and so that I and my parents and remitter issue may here after be called, known and distinguished not by former name/surname, but assumed name/surname VELLANKI RAMESH, S/o Venkateswara Rao, mother name-Vijaya Bharathi Vellanki
Spouse name-Sireesha Vellanki

In the Court of The Principal Junior Civil Judge at Kakinada
O.S. No.489/2020

Beetween :-
Canara Bank (Previously Sindicate Bank) Represented by its Senior Branch Manager, Vakalapudi Branch, Kakinada
...Plaintiff
and
Ponduru Sridevi and others
...Defendants

To
D1) Ponduru Sridevi W/o. Trinadha Rao, R/o.D.No.1-357, Rayudupalem, Kakinada. Kakinada Dist.
D2) Katikidala Kishore kumar, S/o. Vishnu, R/o. D.No.70-2b-4, Market Street, Ramanayyapeta, Kakinada-5, Kakinada Dist.
పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాద్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.10-01-2025** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥**10:30**ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
V.Venkata Ramana Murthy
Advocate, Kakinada
Cell : 9866033899

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం
O.S.No.9/2024

Between:-
Gedala Trimurthulu ..Plaintiff
And
Vanga Muni Kumari and Others
...Deffendants
1. Vanga Muni Kumari wife of Raja Sekhar, Hindu, aged 32 years, resident of D.No.23-15-11, Flat No. B-1, Sri Vijaya Srinivasa Apartments, Subash Nagar, Rajamahendravaram, E.G. District. RJCJC.
2. Vanga Raja Sekhar son of Venkata Trinadh, Hindu, aged 36 years, resident of Door No. 23-15-11, Flat No. B-1, Sri Vijaya Srinivasa Apartments, Subash Nagar, Rajamahendravaram, East Godavari District. RJCJC
...1,2 Deffendants
పై నంబరు దావాలో 1,2,ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. **22-01-2025** సం॥రం తేదీ ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. తేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **కె.భరణికుమార్**
27-12-2024 అడ్వకేట్, రాజమండ్రి

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీ గండేపల్లి సత్తిబాబు తండ్రి.గండేపల్లి భూషణం గార్కి గండేపల్లి గ్రామంలో గల డాక్యుమెంట్ నెం.9111/2023 శెటిల్‌మెంటు దస్తావేజు పొందియున్నారు. సదరు ఆస్థిని వెరిటాస్ ఫైనాన్స్ ప్రైవేటు లిమిటెడ్, రాజమహేంద్రవరం బ్రాంచ్ నందు ఋణం తీసుకొనుచున్నారు. సదరు ఆస్తికి సంబందించిన డాక్యుమెంట్ ఒరిజినల్ రిజిష్టర్ దాస్తావేజు నెం.5110/2014. ఈ డాక్యుమెంట్ జిరాక్సు నిమిత్తం గండేపల్లి ఇంటిదగ్గర నుండి రాజమహేంద్రవరం వచ్చే దారిలో పడిపోవడం జరిగింది. వెరిటాస్ ఫైనాన్స్ ప్రైవేటు లిమిటెడ్, రాజమహేంద్రవరం బ్రాంచ్ నుండి నా క్లయింట్ ఋణాన్ని వినియోగించు కుంటున్నారు. ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ పోయిన దృష్ట్యా ప్రత్యామ్నాయంగా శెటిల్‌మెంటు దస్తావేజు 9111/2023 ఒరిజనల్ డాక్యుమెంటు సదరు బ్రాంచ్‌కు అవసరమైన అన్ని డాక్యుమెంట్స్‌తోపాటు డిపాజిట్ చేస్తున్నారు. కావున ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు ఒరిజినల్ డాక్యుమెంట్స్ కనుగొన్న లేదా పైన తెలిపిన నా క్లయింట్ చిరునామాకు వాపసు చేయగలరు. ఇంకనూ తెలియజేయునది ఏమనగా ఈ డాక్యుమెంట్స్ దొరికిన వారు వాటిని వినియోగించిన ఎడల చట్ట విరుద్ధముగా మరియు వారిపై అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడును. కావున ఈ ప్రకటన జారీ చేయడమైనది.
ఎస్. తాతారెడ్డి
అడ్వకేట్/నోటరి
రామచంద్రాపురం, రామచంద్రాపురం
27-12-24 సెల్ 98866960337

మండలాభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

మాట్లాడుతున్న ఎంపిపి అచ్యుత జానకి

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపిపి అచ్యుత జానకి రాంబాబు సూచించారు. ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సర్వసభ్య సమావేశానికి ఆయా శాఖల అధికారులు గైర్హాజరవడంపై జడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు తో పాటు సభ్యులు ధ్వజమెత్తారు. సమావేశానికి ఇద్దరు ముగ్గురు అధికారులు మినహా ఆయా శాఖల అధికారులు హాజరు కాకపోవడమేమిటని ప్రశ్నించారు. అధికారులు సమావేశానికి రాకపోతే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి హాజరుకాని అధికారుల వివరాలు ఉన్నతాధికారులకు తెలియపరచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎంపిడిఒ పిఆర్‌సి.రాజ్ కుమార్, వైస్ ఎంపిపి సాదే శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు అహ్మద్ అలీషా, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఎంపిటిసి ల సమాఖ్య మండల అధ్యక్షుడు పెట్టా అప్పారావు, సర్పంచ్ లు జిన్నూరి వెంకటేశ్వరరావు, బద్రి బాబ్జి, నల్లా వెంకటేశ్వరరావు, చిక్కం పెదబాబు, యర్రంశెట్టి రామచంద్ర రావు, ఎంపిటిసి సభ్యులు కొంకి ఏడుకొండలు, నిమ్మకాయల రాము, వంగా గిరిజ కుమారి, అంగాని ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సిసి కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - అమలాపురం

ప్రతీచోటా సిసి కెమెరా ఉండాలనీ, గ్రామస్తులు సిసి కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పట్టణ సిఐ వీరబాబు అన్నారు. శుక్రవారం స్థానిక పేరూరు గ్రామంలో బేతాళ స్వామి, ఆంజనేయస్వామి , శివాలయం వద్ద ప్రజా భద్రత పై గ్రామ పెద్దలతో చర్చించి సిసి కెమెరాలు ఏర్పాటు గురించి అవగాహన కల్పించారు. గ్రామ పెద్దలు 20 సిసి టీవీ కెమెరాలు ఏర్పాటుకి అంగీకరించినట్లు సిఐ వీరబాబు, ఎస్ఐ కిషోర్ బాబు తెలిపారు.

తోటపేట గ్రామ సర్పంచ్ ఆకస్మిక మృతి

ప్రజాశక్తి - రామచంద్రపురం


కామరాజు(ఫైల్)

మండలం లోని తోటపేట గ్రామపంచాయతీ సర్పంచ్ కోరపు కామరాజు (59) ఆకస్మికంగా మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శుక్రవారం స్వగృహంలో తుది శ్వాస విడిచారు. ఆయనకు కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృతికి పలువురు దళిత నాయకుల సంతాపం తెలిపారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రామచంద్రపురం
E.P 73/19 IN 0.S. 198/2004

Between:
MS Kanakatala Venkata Lakshmi ...Petitioner/DHR
And
ShekJafar ali and Another ...Respondanted/JDR
JDR-1: Shek Jofar ali,s/o ali, muslim, Male, 40years, D.No:5-11-5, propretar of Limra Enterprises, Burugunta Tank, Mandapeta town & Mandal, Dr. B.R.A.Konaseema District, Alamuru PJC
JDR-2: Limra Enterprises, Rep. By its propreitar shek Jafar ali, s/o ali, Muslim, Male, 40 yours, D.No: 5-11-5, Burugunta tank, Mandapeta town,Mandal, Dr.B.R.A. Konascema District, Alamur PJCJ.
ప్రకటన
మీకు పై నెంబర్ కేసులో పిటిషనర్ / డి.హెచ్.ఆర్ తరుపున కోర్టు వారి ఆర్డరుపై ఆర్డరు 21, రూల్-64, రూల్-66, ఎన్ని సార్లు మీకు నోటీసులు పంపినను మీరు బుద్ధి పూర్వకంగా తీసు కొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు ఆర్డరు వేశారు. మీరు **ది.07-01-2025** తేదీన కోర్టువారి ఎదుట ఉదయం **10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గానీ హాజరు కావలెను. లేని యడల శ్రీ కోర్టు వారు పరోక్షంగా తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
Surampudi Gangadharam
Advocate,Ramachandrapuram
Cell No.8977474986

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
A.S No:6/2020

Between:-
1) ప్రిన్సిపల్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ముమ్మిడివరం & అదర్స్ ...అప్పీలెంట్స్
Vs
1) భూసారపు గురవయ్య
2) ఉంగరాల చిన్న S/o not known, యానం, pin: 533464 ...రెస్పాండెంట్స్
ఈ పై నెంబరు అప్పీలు నందు 2వ రెస్పాండెంట్ అయిన ఉంగరాల చిన్న గారికి ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసి యున్నను అమలు జరిగి ఉండలేదు. ఈ కారణంగా పై కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. సదరు అప్పీలు వాయిదా **ది.31-12-2024**వ తేదీన అయి ఉన్నది. సదరు వాయిదా తేదీన ఉదయం **10.30** ని॥లు మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడుననీ తెలియజేయడమైనది.
వాయిదా తేది 31-12-2024
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వనము చంద్రశేఖర్ రావు
సహాయ ప్రభుత్వ న్యాయవాది
అమలాపురం అమలాపురం
27-12-2024 సెల్ 9912255333

పురపాలక సంఘ కార్యాలయం, కొవ్వూరు
ఆర్.ఓ.సి. నెం. 10(7)/2024/ఇ1 తేది. 27-12-2024

ఇ-ప్రొక్యూరుమెంట్ టెండరు నోటీసు

కొవ్వూరు పురపాలక సంఘ సాధారణ నిధులు మరియు 15వ ఆర్థిక సంఘ నిధులతో మొత్తము రూ. 57.41 లక్షల విలువ గల (8) పనులకు చేయుటకు టెండర్లను ఇ-ప్రొక్యూరుమెంట్ ప్లాట్ ఫామ్ ద్వారా ప్రకటించబడినది. వివరములకు http://tender.e-procurement.gov.in దర్శించండి.

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు : తేది.27-12-2024 మధ్యాహ్నం గం॥ 1.00 నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు : తేది.10-01-2025 న సాయంత్రం గం॥ 4.00లకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు : తేది.10-01-2025 న సాయంత్రం గం॥ 4.30 వరకు
4) టెండర్లు తెరచుట : తేది.10-01-2025 న సాయంత్రం గం॥ 5.00 నుండి

సం/- **టి.నాగేంద్రకుమార్**
కమిషనర్
కొవ్వూరు పురపాలక సంఘము

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RASECC, రాజమండ్రి (05254)

ముందస్తు అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 (5) & (6) నిబంధనల ప్రకారము జారీచేయబడినది)

దిగువ వారికి నోటీసు జారీ చేసిన తేది : **17.12.2024**
1వ దరఖాస్తుదారు: **శ్రీమతి దాపర్తి అనూష, భర్త : లక్ష్మి నరసింహారావు,** డి.నెం.1-120, సాయిబాబా గుడి దగ్గర, గౌరీపట్నం గ్రామం, దేవరపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా మొబైల్ : 9908739990, 0883-2434219. మరొక చిరునామా : కేరాఫ్ ఎమ్.ఆర్. గ్రానైట్స్, కొండగూడెం గ్రామం, కనకదుర్గమ్మ గుడి దగ్గర, గౌరీపట్నం, పశ్చిమ గోదావరి జిల్లా -534313, మొబైల్ : 9908739990, 9951929999. 2వ దరఖాస్తుదారు : **శ్రీ దాపర్తి లక్ష్మి నరసింహారావు, తండ్రి : డి.అచ్యుతరావు,** డి.నెం.1-120, సాయిబాబా గుడి దగ్గర, గౌరీపట్నం గ్రామం, దేవరపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా. మొబైల్ : 9908739990, 0883-2434219. మరొక చిరునామా : కేరాఫ్ ఎమ్.ఆర్.గ్రానైట్స్, కొండగూడెం గ్రామం, కనకదుర్గమ్మ గుడి దగ్గర, గౌరీపట్నం, పశ్చిమ గోదావరి జిల్లా - 534313, మొబైల్ : 9908739990, 9951929999 **(LAP LOAN A/c No. 37040624950)**

సర్ఫేసి చట్ట 2002 ప్రకారం, భద్రతా ఆసక్తి (అమలు) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8(6) r/w 9(1) కింద నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్ లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు దిగువ సంతకందారు అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రాజమండ్రి మెయిన్ బ్రాంచ్, తూర్పు గోదావరి జిల్లా** యొక్క అధీకృత అధికారి **తేది.03.10.2024** న డిమాండ్ నోటీసును జారీచేసినారు. **(LAP LOAN A/c No. 37040624950) కు చెంది తేది.02-10-2024 నాటికి రూ.25,15,123.00 (అక్షరాల ఇరవై ఐదు లక్షల పదిహేను వేల నూట ఇరవై మూడు రూపాయలు మాత్రమే) + తేది.03-10-2023** నుండి పైన తెలిపిన సొమ్ముమీద కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు అయిన ఖర్చులు, కాస్ట్, ఛార్జీలు మొ॥నవి (తదుపరి చెల్లింపులు ఏవైనా ఉంటే ఖాతాకు మినహాయించబడును) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించ వలసినదిగా కోరడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్ లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **స్వాధీనం** చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.08.12.2024**న **ప్రజాశక్తి** మరియు **ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలలో కూడా** రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.17.12.2024** న డిమాండ్ చేసిన నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును వర్తించు వడ్డీతో సహా ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

బ్యాంకుకు తనకా ఉంచబడిన స్థిరాస్తి వివరములు
రిజిష్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.815/2012, తేది.09-02-2012 నాటి శ్రీ దాపర్తి లక్ష్మినరసింహారావు, తండ్రి : శ్రీ డి.అచ్యుతరావు గారి పేరున గల ఆస్థి-డాక్యుమెంట్ ప్రకారం గల షెడ్యూలు :
షెడ్యూలు-ఎ : తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రీ, రాజమండ్రి అర్బన్ మండలం, రాజమండ్రి గ్రంధి ప్రకాష్ నగర్, రాజమండ్రి మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, ఆర్.యస్.నెం.291 మరియు 292 లలోని ఎ.35.79 సెంట్లు పూర్తి విస్తీర్ణంలో తూర్పు వైపున ఎ.12.00 సెంట్లు భూమి లే అవుట్‌లుగా మార్చిన ప్లాట్లులోని ప్లాటు నెం.77, డి.నెం.86-2-21 గా గల 450 చ.గ.లు లేదా 376.470 చ.మీ.లు విస్తీర్ణంలోని కె.వి.యస్.ఆర్.ప్లాజా నందు 23.44 చ.గ.లు మున్సిపల్ కార్పోరేషన్ వారి రోడ్డు విస్తరణ కొరకు విడిచి పెట్టగా మిగిలిన 426.55 చ.గ.లు విస్తీర్ణం గల స్థలమునకు హద్దులు : **తూర్పు** : 30 అ.లు వెడల్పు లే అవుట్ రోడ్డు---45-00 అ.లు, **దక్షిణం** : ప్లాటు నెం.80 లోని స్థలము--85-30 అ.లు, **పడమర** : ప్లాటు నెం.76 లోని స్థలము---45-00 అ.లు, **ఉత్తరం** : ప్లాటు నెం.72 లోని స్థలము ---85-30 అ.లు.
పై హద్దుల మధ్య గల 426.55 చ.గ.లు విస్తీర&ంలోని అవిభాజ్యపు మరియు అనిర్ధష్టపు ఉమ్మడి హక్కుతో అనగా 63.98 చ.గ.లు లేదా 53.49 చ.మీ.లు విస్తీర్ణం గల స్థలము అన్ని యీజిమెంటరీ హక్కులు, నీటి వనరులు మొదలగు వాటితో సహా.
షెడ్యూలు -బి : కె.వి.యస్.ఆర్.ప్లాజా (స్టిల్ట్ + జి+3 పై అంతస్థులు) నందు మొదటి అంతస్థులోని 1730 చ.అ.లు ప్లింత్ ఏరియా (బాల్కానీలు, కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్) తో ఫ్లాటు నెం.ఎఫ్-2 నకు హద్దులు : **తూర్పు** : కామన్ కారిడార్ & మెట్లు & లిఫ్టు, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై.

తేది : **17.12.2024** సం/- అధీకృత అధికారి
ప్రదేశం : రాజమహేంద్రవరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా